# విలేకరులు కావలెను

సూర్య దినపత్రికలో పనిచేయుటకు

సత్తుపల్లి ఆర్‌సి , సత్తుపల్లి టౌన్‌కు విలేకరులు కావలెను.

వివరాలకు : పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం జిల్లా బ్యూరో

సెల్: 9182039525



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 17, డిసెంబర్ 2023





## మహబూబాబాద్ ఎంపి బరిలో

# డాక్టర్ శంకర్ నాయక్....?



2 లో..





**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిట్టింగ్ ఎంపిలు సైతం వెనుకడుగు వేస్తుంటే కాంగ్రెస్ తరపున పోటీలో నిలిచేందుకు నేతలు మక్కువ చూపుతున్నారు. మరో 6 నెలల్లో ఎంపీఎలక్షన్స్ జరగనుండటంతో మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ కోసం తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ శంకర్‌నాయక్ తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. సింగరేణి వైద్యుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా విశేష గుర్తింపు ఉన్న శంకర్‌నాయక్ 2018 కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో కీలకంగా వ్యవహరించారు.

## వైభవంగా బాలాజీ కళ్యాణం..

-నేటి నుండి ధనుర్మాస వైకుంఠ ఏకాదశి అధ్యాయనోత్సవాలు ప్రారంభం



3 లో..

## పల్లెదవాఖానాను పరిశీలించిన కేంద్ర బృందం



2 లో..

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత



2 లో..

## ముగిసిన జిల్లా స్థాయి గిరిజన క్రీడోత్సవాలు

### - ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న దమ్మపేట జోన్



2 లో..

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలకు భద్రాద్రి జిల్లా స్థాయి క్రీడా పోటీలు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ఈ నెల 14 న ప్రారంభమైన పోటీలు శనివారంతో ముగిశాయి.

# ముగిసిన జిల్లా స్థాయి గిరిజన క్రీడోత్సవాలు









ఈ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.మణెమ్మ ఐటిడిఏ భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్, విజయలక్ష్మి ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ యస్.చంద్రమోహన్ ఏటిడిఓ దమ్మపేట, ఎస్కే.జహీరుద్దీన్ ఏటిడిఓ వైరా, పి నరసింహారావు ఏటీడీవో భద్రాచలం, బి.రూపదేవి ఏటీడీవో ఇల్లందు యస్. తిరుమల రావు ఏటీడీవో ఖమ్మం బి.గోపాలరావు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ రమణయ్య ఏసీఎంవో పిఎంఆర్సి అలివేలు మంగతాయారు, జిసిడిఓ పిఎంఆర్సి ఐటిడిఏ, జోనల్ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్స్ కె.వెంకటనారాయణ, యస్.నాగేశ్వరరావు, బి.రాంబాబు బి.నెహ్రూ, డాక్టర్ వీరనాయక్ పిడి మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని , బుగ్గ వెంకటేశ్వర్లు పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం, ఎస్.బాలసుబ్రమణ్యం పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల కరకగూడెం, బి.హరికృష్ణ పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తపల్లి, బి.సైదులు పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల కోయగూడెం, కె.వెంకటేశ్వర్లు పిఈటి ఆశ్రమ ఉన్నత పాఠశాల సున్నం బట్టి, 70 మంది పిడి , పిటిలున్నారు. యన్.సి.సి ఆఫీసర్స్ బి.నాగులు బి.తారాచంద్, బి.కృష్ణ, జి.చలపతిరావు స్పోర్ట్స్ ఆఫీసర్ వాలంటీర్ల విభాగం లో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గిరిజన సంక్షేమ వసతి గృహాల వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని 7 జోన్ ల నుండి మొత్తం 1295 మంది బాల బాలికలు 8 క్రీడా అంశాలలో ఈ క్రీడా పోటీలకు హాజరైనారు. వివిధ క్రీడాంశాలలో ఉన్నత ప్రతిభ కనబరిచిన క్రీడా కారులు బాలికలు 224, బాలురు 224 మందిని సెలక్షన్ చేయడం జరిగింది. వీరిని రాష్ట్ర స్థాయి లో జనవరి 4 నుండి 6 వ తారీకు జరిగే క్రీడోత్సవలకు వెళుతున్నట్లు తెలిపారు. ఓవరల్ ఛాంపియన్ షిప్ దమ్మపేట జోన్ కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

## రోడ్డు పనులను పర్శిలించిన ఎంపిటీసి కోటేశ్వరరావు



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని కూనవరం గ్రామ పంచాయతీలోని యన్‌టీఆర్ నగర్, కూనవరం ఏరియాలలో క్రొత్త రోడ్డుకు ఇరువైపుల జరుగుతున్న గ్రావెల్ పనులను ఎంపిటీసి గుడిపూడి కోటేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఎంపిటీసి మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ పోయకపోవడం వలన సైకిల్లు, మోటారు సైకిల్లు, ఆటోలు రోడ్డుకు క్రిందకు దిగితే అంచులు ఎక్కువగా ఉండటం వలన రోడ్డు పైకి ఎక్కలేక ఇబ్బందిగా ఉండుట వలనపై అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. అదేవిదంగా బాంబే కాలనీ గాంధీ బొమ్మసెంటర్ దగ్గర నుండి రైల్వే గేట్ వరకు స్పీడ్ బ్రేకర్లు త్వరగా వేయగలరని సంబందించిన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గౌస్‌పాషా, వల్లభనేని ఉపేందర్, పాయం నాగరాజు, ఆకారపు వీరన్నచారి, మడకం ముత్తయ్య, కుడిపూడి లక్ష్మణ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఎంపి బరిలో డాక్టర్ శంకర్ నాయక్....?



2023లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు గెలుస్తానని ప్రచార కమిటీ కొ-చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన శపధాన్ని నెరవేర్చడం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తనకున్న పరిచయాలను ఓట్లుగా మలిచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శపధాన్ని నిలబెట్టడంలో కృషి చేశారు. కాంగ్రెస్ నుంచి మహబూబాబాద్ ఎంపీగా బరిలో నిలిచేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టిన ఆయనకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలు పుష్కలంగా ఉన్నట్టు తెలిసింది. ఇదే క్రమంలో రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆయన తరచుగా కలుస్తునే ఉన్నారు.

## మనసున్న మహనీయుడు గొడిశాల



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని తోగూడెం గ్రామానికి చెందిన జిమ్మిడి నరసింహులు అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో కుటుంబానికి వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా డిసిసి అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మృతిచెందిన నరసింహులు కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని, కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తుందని, ఎవరు అధైర్యపడవద్దు, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు పేదవారికి అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు పాయం సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టేముక్కల స్వతంత్ర రెడ్డి, చల్లూరి లక్ష్మయ్య, కొంపల్లి నగేష్, బుడిగం సందీప్, పాయం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని ఉప్పుసాకలో అక్రమంగా ఇసుక తోలుతున్న ట్రాక్టర్ను బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని ఉప్పుసాకలో కిన్నెరసాని వగు నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ను శనివారం తెల్లవారుజామున బూర్గంపహాడ్ ఎస్సై రాజ్కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై నాగభిక్షం సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి ఇసుక ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్కు తరలించారు. ఇసుక ట్రాక్టర్ను పట్టుకున్న ఎస్సై నాగభిక్షం, కానిస్టేబుల్ గోపాల్ను ఎస్సై రాజ్కుమార్ అభినందించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు.

## పల్లెదవాఖానాను పరిశీలించిన కేంద్ర బృందం

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మోరంపల్లిబంజర్ పీహెచ్సీ పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోని పల్లె దవాఖానాను ఎన్క్యూఏఎస్ సెంట్రల్ టీమ్ శనివారం సందర్శించింది. కేంద్రబృందం శర్మ, రంజిత్బారువా వీరిద్దరూ పల్లెదవాఖానాను సందర్శించి రికార్డులు పరిశీలించి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్హెచ్పీ, ఏఎన్ఎం, ఆశాలను సేవలు ఎలా అందిస్తున్నారని వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. బీపీ, షుగర్ రోగులను పిలిపించి వారికి సేవలు ఎలా అందుతున్నాయో స్వయంగా పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, టీకాల కార్డులను పరిశీలించారు. వీరి వెంట జిల్లా ఎన్క్యూఏఎస్ టీమ్ సభ్యులు వైద్యులు పి.స్పందన, మేనేజర్ శృతి, డీపీఎం దుర్గ, పీహెచ్సీ వైద్యురాలు లక్ష్మిసాహితీ, వైద్యసిబ్బంది ఉన్నారు.



# వైభవంగా ఆలయాల పునః ప్రతిష్ట







**గుండాల,సూర్య (మేజర్ న్యూస్)–** గుండాల మండలపరిధిలోని కాచనపల్లి గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి, ఆంజనేయ స్వాముల ఆలయాలలో గత కొద్ది సంవత్సరాలుగా నిత్యపూజలు, దూపదీప నైవేద్యాలు లేక ఆలయాలను మూసివేయడంతో గ్రామానికి అరిష్టత ఏర్పడుతుందని వేదపండితులు తెలుపగా, గ్రామస్తులు సంఘటితమై ఆలయాలను ఎలాగైనా పునప్రతిష్టింపచేయాలని పూనుకున్నారు. తమకు తెలిసిన వారికి ఆలయాల పరిస్థిని వివరించగా హైదరాబాదుకు చెందిన ఎన్ఆర్ఐలు ఆలయాల పున ప్రతిష్టింప చేసేందుకు ముందుకు రావడంతో శనివారం యాదాద్రికి చెందిన వేద పండితుల తో పునః ప్రతిష్ఠింప చేశారు. ఆలయ ప్రతిష్టకు అన్నివిదాలుగా సహకరించిన సిఎస్ఎస్ ఇన్ఫోసిస్టం సీఈఓ సాయి శ్రీనివాస్, సౌమ్య దంపతులను, ఎన్ఆర్ఐ శ్రావ్య (యుఎస్ఎ), డా. కొండ ప్రదీప్ కుమార్ తో పాటు, అన్నాదాతలు కోయల్కర్ రాకేష్, మందపూరి సాయిబాబు దంపతులను ఆలయకమిటి సభ్యులు పట్టు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ దొర, పటేల్ , ఆలయకమిటి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్టీలకు కేటాయించాలి

**–కంచర్ల చంద్రశేఖర్‌రావు నియామకం రద్దు చేయాలి**

**–బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్టీలకు కేటాయించాలని,కంచర్ల చంద్రశేఖర్‌రావు నియామకం రద్దు చేయాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు.తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం 2018 ప్రకారం జనాభా ప్రాతిపదికన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్టీకు రిజర్వ్ చేయబడింది.ఇంతకాలం జడ్పీ చైర్ పర్సన్‌గా ఉన్న కోరం కనకయ్య ప్రస్తుతం ఇల్లెందు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని, ఏజెన్సీ ఏరియాలో ఎస్టీ లకు రిజర్వ్ చేయబడ్డ చైర్ పర్సన్ పదవికి జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ ను తాత్కాలికంగా జడ్పీ చైర్మన్‌గా ఎంపిక చేయడం, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని, ఆదివాసీలకు దక్కిన రాజ్యాంగ హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం ప్రతి చోటా చేస్తున్నారని ఆరోపించారు.కావున రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసి) ఏటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి మరో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని జడ్పీ చైర్ పర్సన్ గా ఎంపిక చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్నదని, లేని పక్షంలో రాజ్యాంగబద్ధంగా, చట్టప్రకారం ప్రభుత్వంపై న్యాయ పోరాటానికి సిద్ధమని తెలిపారు.

## నేడు ఇల్లందు, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నలిపివేత

ఇల్లందు, సూర్య (మెజర్‌న్యూస్) – నేడు ఇల్లందు పట్టణంలోని సివిల్ లైన్, సబ్ స్టేషన్‌లలో విద్యుత్‌శాఖ వారు మరమ్మత్తులు నిర్వహిస్తున్నందున ఇల్లందు పట్టణం, అదేవిధంగా పరిసర ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. పరిసర ప్రాంతాలైన సుదిమల్ల, 21 ఫీట్, బుజ్జాయిగూడెం, రొంపెడు ఫీడర్లలో కూడా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాబట్టి ఈ విషయాన్ని ఇల్లందు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని ఆయన కోరారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం



సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని పాత అంజనాపురం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సమక్షంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు వినియోగాన్ని మించి రసాయన ఎరువులను, క్రిమిసంహారక మందులు, కలుపు నాశనులు వాడడం వల్ల నేల,నీరు,గాలి కాలుష్య బారిన పడి వ్యవసాయ ఉత్పత్తులు, దిగుబడులు గణనీయంగా తగ్గిపోయిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని అన్నారు. దీనిలో భాగంగా సేంద్రియ ఎరువులు,పచ్చిరొట్ట ఎరువులను వినియోగించి వ్యవసాయం చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ముఖ్యంగా గోవుపేడ, గోమూత్రంతో ద్రవజీవ మూత్రం,ఘనజీవ మూత్రం తయారు చేసుకొని పంటల ఉత్పత్తిలో వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్మద మాట్లాడుతూ వచ్చే సంవత్సరం రైతులు కొంత ఏరియాలో ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా బాలాజీ కళ్యాణం..

**–నేటి నుండి ధనుర్మాస వైకుంఠ ఏకాదశి అధ్యాయనోత్సవాలు ప్రారంభం..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

– ధనుర్మాస అధ్యాయనోత్సవాలు ప్రారంభం:– శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం నుండి ధనుర్మాస, వైకుంఠ ఏకాదశి, అధ్యాయనోత్సవాలు ప్రారంభిస్తున్నట్లు ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 డిసెంబర్ 2023 నుండి 15 జనవరి 2024 వరకు ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించబడతాయని, డిసెంబర్ 23వ తేదీ వైకుంఠ ఏకాదశి నా ఉత్తర ద్వార దర్శనం, జనవరి 15న శ్రీ గోదా రంగనాధుల కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు చే'తిరుప్పావై' సేవా కాలం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



## వార్డ్ అధికారులతో అత్యవసర సమావేశం

**– దిశా నిర్దేశం చేసిన మున్సిపల్ చైర్మన్**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కొంత మేరకు నెలకొన్న సమస్యల పట్ల రిపోర్టును శనివారం సాయంత్రం కల్లా ఇవ్వాల్సిందిగా వార్డు ఆఫీసర్లను ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆదేశిస్తూ పలు సమస్యల నివారణ పట్ల దిశా నిర్దేశం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లతో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శనివారం అత్యవసర ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలు అయిన ప్రధానంగా స్ట్రీట్ లైటింగ్, పంపుల లీకేజ్, శానిటేషన్ సంబంధించిన అంశాలను ప్రతి ఒక్కరు శనివారం సాయంత్రం కల్లా సమగ్ర రిపోర్ట్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు. వార్డ్ ఆఫీసర్లు ఎలక్షన్ల ప్రక్రియలో నిమగ్నమై ఉన్నందున వార్డులలో కొంతమేరా సమస్యలు ఏర్పడ్డాయని వాటన్నిటిని రిపోర్ట్ చేసి ప్రతి ఒక్కరు తనకు అందజేయాలని కోరారు. రిపోర్టు ఆధారంగా ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా కార్యచరణ రూపొందించుకుందామని పేర్కొన్నారు. శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని జవాన్లకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్ఐ శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శీను , మిషన్ భగీరథ డీపీఎం విజయ్, జూనియర్ అసిస్టెంట్లు వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



# పొంగులేటి సోదరుని కుమారుడి నిశ్చితార్థ వేడుకలు

### -పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– తెలంగాణ రవాణా, గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడి నిశ్చితార్థం హైదరాబాద్‌లోని రాజ పుష్పహౌస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క, ప్రచార కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధు యాష్కి గౌడ్, విప్ బీర్ల ఐలయ్య, తదితర ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిసారు.

## బలగం శ్రీధర్‌కు పితృ వియోగం

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని విద్యానగర్ పంచాయతీ 12 వార్డు మెంబర్ బలగం శ్రీధర్ తండ్రి బలగం శ్రీరాములు (70) శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, ప్రముఖ న్యాయవాది జీవికే మనోహర్, సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. బిఆర్ఎస్ పట్టణ నాయకులు కనుకంట్ల శ్రీనివాస్, మండలి శ్రీనివాస్, రామంజనేయ కాలనీ పంచాయతీ వార్డు మెంబెర్ కొప్పరి నవతన్, మాల మహానాడు నాయకులు తుంపిరి శివ, సుజాతనగర్ కాంగ్రెస్ నాయకులు తుంపిరి రామస్వామి, తదితరులు బలగం శ్రీరాములు కు నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఆత్మస్థైర్యం నింపారు.



# గ్రామపంచాయతీలో ప్రతి పనిని రికార్డులో నమోదు చేయాలి

### – డిఎల్పిఓ పవన్



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిని రికార్డ్ లో నమోదు చేయాలని డిఎల్పిఓ పవన్ పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. శనివారం పినపాక మండలంలో ఉప్పాక, ఎల్చిరెడ్డిపల్లి, సీతంపేట, పినపాక, తోగూడెం గ్రామపంచాయతీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలలో పలు రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా తమ బాధ్యతలు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. గ్రామాలలో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామపంచాయతీలో నిధుల వినియోగంపై ప్రతి రికార్డును నమోదు చేయాలన్నారు. గ్రామ సభల్లో చేసిన తీర్మానాలు సైతం రికార్డు రూపంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలి

### – పొట్లపల్లి సర్పంచ్ కళ్యాణి, డాక్టర్ మధు



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – చిన్నారులకు కచ్చితంగా వైద్యులు సూచించిన వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని పొట్లపల్లి సర్పంచ్ కళ్యాణి గ్రామస్తులకు సూచించారు . ప్రతి నెలలో మూడవ శనివారం పొట్లపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన చిన్నపిల్లల టీకాల క్యాంపును ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులలో వ్యాక్సిన్ల గురించి అర్థం లేని భయాలు అనేకం ఉంటాయని, భయాలు అపోహలు విడనాడి డాక్టరు చెప్పినట్లుగా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తేనే వాళ్ల భవిష్యత్తు భవ్యంగా ఉంటుందన్నారు. అనంతరం సర్పంచ్ కళ్యాణి బీపీ, షుగర్ టెస్టులు చేయించుకున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించే ఉచిత ఆరోగ్య టెస్టులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మధు మాట్లాడుతూ శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. చిన్నపాటి అనారోగ్యాలు పౌష్టికాహార లోపాలు ఉన్నప్పటికి వ్యాక్సిన్ వేయవచ్చని అన్నారు. వ్యాక్సిన్ విషయంలో వేయవలసిన మోతాదు మాత్రం కరెక్ట్‌గా వేయాలన్నారు. పిల్లలకు ఏఏ వ్యాక్సిన్లు ఏ వయసులో వేయాలో పూర్తి చిట్టా ఉందని, ఆ ప్రకారంగానే తప్పకుండా వేయించాలన్నారు. గ్రామ పంచాయతీలో హెల్త్‌క్యాంపుల ఏర్పాటు, పిల్లలకు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వివరించడంలో సర్పంచ్ కళ్యాణి సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## నర్సరీ పనులను పరిశీలించిన ఎంపీడీవో - చంద్రశేఖర్

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని ఉప్పాక, తొగ్గుడెం, సీతారాంపురం గ్రామపంచాయతీలలో నర్సరీ పనులను మండల ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని పంచాయతీ కార్యదర్శులను, ఫీల్డ్ అసిస్టెంట్లను అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కలు నాటడం , నర్సరీని మార్చడం గ్రేడింగ్ చేయడం కోసం కొత్త పనిస్థలాన్ని గుర్తించాలని సూచించారు. గుర్తించిన స్థలాల్లో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. నర్సరీలలో ఇళ్లలో పెంచే మొక్కలతో పాటు, రోడ్లకు ఇరువైపులా నాటేందుకు ఉపయోగపడే మొక్కలు నాటాలని తెలియజేశారు. బ్యాగ్ గ్రేడింగ్ పనులు సైతం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు ఆదినారాయణ, అరుణ శ్రీ, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# బిఎల్ఓ విధులు నిర్వహించిన అంగన్‌వాడీలకు వేతనాలు చెల్లించాలి

### – ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిఎల్ఓ విధులు నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు 2 నెలలుగా పెండింగ్లో ఉన్న బిఎల్ఓ డ్యూటీ చేసిన తక్షణమే వేతన ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమ్మలయ్య కోరారు. శనివారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్‌లో కొత్తగూడెం ఆర్డిఓకి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, రూప, నందినిదేవి, భవాని, హేమ, రాజేశ్వరి, బానోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుగనుల విస్తరణకు భూసేకరణ

### – ఆర్డీఓ అశోక్ చక్రవర్తి ఆధ్వర్యంలో గ్రామసభ



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లి మండలంలో బొగ్గు గనుల విస్తరణకై కిష్టారం గ్రామం, కిష్టారం రెవిన్యూ పరిధిలోగల 36 ఎకరాల భూమిని సింగరేణి వారు భూసేకరణ నిమిత్తం నోటిఫికేషన్ ద్వార లోగడ సేకరించారు. భూసేకరణలో భాగంగా ప్రాదమిక నోటిఫికేషన్‌ను కలెక్టర్ జారీచేసారు. శనివారం ప్రాథమిక నోటిఫికేషన్ తరువాత తదుపరి చర్యగా భూసేకరణ చట్టాన్ని అనుసరించి గ్రామ సభ నిర్వహించారు. ఎవరికైతే సర్వే నెంబర్‌లో గాని, విస్తీర్ణంలో గాని, పేరు విషయంలో గాని అభ్యంతరం తెలుపగలరని ఆర్డీఓ కల్లూరు కోరారు. సంబందిత హక్కు దార్లు కొన్ని అభ్యంతరలను ఆర్డీఓ దృష్టికి తీసుకురాగా వాటి రికార్డులని పరిశీలించి తగిన చర్యలు తీసుకున్నారు. ఈ గ్రామసభలో ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవి.నరసింహారావు, కిష్టారం సర్పంచ్ రేణుక ఈశ్వర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ కొత్తగూడెం ఏరియా తౌరియ, ఆర్డీఓ కార్యాలయ సిబంది, కిష్టారం గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులుగా అల్లాడి జయరాజు నియామకం

### – నియామిక పత్రాన్ని అందజేసిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెన్నం కొండ




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం పట్టణానికి చెందిన యువకుడు, స్నేహశీలి, అల్లాడి జయరాజుని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ దళిత ప్రజాసంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నం కొండ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అల్లాడి జయరాజు మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడమే తన బాధ్యతగా పనిచేస్తానన్నారు. దళిత ప్రజా సంఘం దళితుల సమస్యలపై నిత్యము అలుపెరగని పోరాటం చేస్తుందని దళితులంత ఐక్యతతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. దళిత ప్రజా సంఘం జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాలలో అతి త్వరలోనే కమిటీలు వేయడం జరుగుతుందని తెలిపారు. దళితులకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధైర్య పడవద్దని ఆయన పేర్కొన్నారు. జిల్లా బాధ్యతలు నాకు వప్పజెప్పడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. దళితులంతా ఒక వేదికపైకి రావాలని కోరారు. తన మీద ఉన్న నమ్మకంతో దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు అభినందన తెలిపారు.

# శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం అయోధ్య - అక్షితల కలశ శోభాయాత్ర






**ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్**

శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం అయోధ్య – అక్షితల కలశ శోభాయాత్ర కాల్వొడ్డు శ్రీ ఆంజనేయ దేవాలయం నుండి ప్రారంభమై పొట్టి శ్రీరాములు రోడ్ , గాంధీచౌక్ కమాన్ బజార్ జీవి మాల్ రోడ్ , పాత మున్సిపాలిటీ ఆఫీసు మీదుగా వైరారోడ్ , జెడ్పీసెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, శ్రీశ్రీ జలాంజనేయస్వామి దేవాలయం వైరా రోడ్ (గొరిల్లాపార్క్) వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాధ రామానుజ జీయర్ స్వామి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బోనాల రామకృష్ణ, నేరేండ్ల శ్రీనివాస్, పోలా శ్రీనివాస్, బొడ్డు కృష్ణ, పి.బాలాజీ, పి.రవి, బి.కిశోర్ మరియు టీటీడీ భక్త బృందం, ఇస్కకాన్ భక్త బృందం, వికాస్ తరంగిణి భక్త బృందం, సాయి భజన బృందం, నగర భక్త బృందాలు, అన్ని గ్రామాల నుండి వచ్చిన భక్త బృందాలు, గోశాల, రాజస్థాన్, గుజరాత్, సంఘాలు, రామ, కృష్ణ భక్తులు, హిందూ ధార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారు.

# పెన్షనర్స్ సమస్యలపై పార్లమెంట్‌ను ముట్టడిస్తాం

## –జిల్లా కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పెన్షనర్స్ ఎదుర్కుంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే ఫిబ్రవరిలో పార్లమెంట్ ను ముట్టడిస్తామని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు హెచ్చరించారు. మండల కేంద్రంలోని రావెళ్ల భవన్ లో శనివారం సంఘం సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పెన్షనర్స్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యవసర ధరల వలన అనేక అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.అనేక ఏళ్లగా పోరాటాలు చేస్తున్నా. పాలకులు పట్టించుకోవటం లేదని అగ్రహం వ్యక్తం చేశారు.విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఎంతో సేవ చేసినప్పటికీ ప్రభుత్వాలు తమ పట్ల నిర్లక్ష్యం సరికాదని అన్నారు. ఈపీఎస్ పెన్షన్స్ దారులకు రూ. 9 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పకంలో ఆందోళన ఉధృతం చేస్తామనినిర్వాహంలో ఉన్నప్పుడు ఎంతో సేవ చేసినప్పటికీని ప్రభుత్వాలు తమ పట్ల నిర్లక్ష్యం సరికాదని అన్నారు. ఈపీఎస్ పెన్షన్ దారులకు 9000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఫిబ్రవరిలో జరిగే పార్లమెంటు ముట్టడిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు, వల్లం చెట్ల భాస్కరరావు, కార్యదర్శి భాస్కర్ రెడ్డి, పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్, విష్ణుమూర్తి,కోదండ రామారావు,మంకెనపల్లి నరసింహారావు,భాష, కోటయ్య,రామయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21 న దరిపల్లిలో పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ఈ నెల 21 న పాలిటెక్నిక్ డిప్లమోలో నాలుగో సెమిస్టర్ వరకు ఎటువంటి బ్యాక్లాగ్స్ లేకుండా 2024 లో అర్హత పొందుచున్న పాలి టెక్నిక్ డిప్లమా విద్యార్థిని విద్యార్థులకు డేర్ క్యాంపస్ నందు జరిగే పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో పాల్గొనాలని, ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకై ఉద్యోగ కల్పన కల్పిస్తున్నట్లు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ తెలిపారు. దేశంలోని ప్రముఖ హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ ప్రతినిధులు మరియు దరిపల్లి ప్లేస్మెంట్ వింగ్ వారి ఆధ్వర్యంలో 2024 లో అర్హత పొందుచున్న పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థినీ విద్యార్థులకు ప్రొడక్షన్ ట్రైని ఉద్యోగముల కొరకు పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ 21 వ తేదీ ఉదయం 10:00 గంటలకు దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ పాలిటెక్నిక్ కళాశాల) ప్రాంగణం, ఖమ్మం బైపాస్ –మహబూబాబాద్ రోడ్, ఖమ్మం సిటీ, డేర్ క్యాంపస్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర, ఉమ్మడి ఖమ్మం, న ల్గొండ వరంగల్ జిల్లా పరిసర ప్రాంత పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థిని విద్యా ర్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్: http://www.tinyurl.com/daripallyplacements

వివరాలకు సంప్రదించండి:http://www.dare.ac.in, 9642096424

# మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర పర్యటన





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల, మండాలపాడు, టేకులపల్లి గ్రామాలలో పర్యటించి ఇటీవల అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. టేకులపల్లి లో ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యారు. మండాపాడులో అనారోగ్యంతో మృతి చెందిన తడికమళ్ళ రాజేష్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, వసుమర్తి వెంకటేశ్వరరావు, కనగాల వెంకటరావు, చెక్కిలాల లక్ష్మణరావు,కర్నాటి వీరభద్రారెడ్డి ఇతర బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు లతో పాటు ఎమ్మెల్యే లు మాలోత్ రాందాసు నాయక్, కోరం కనకయ్య, జారె ఆదినారాయణలను మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో స్వర్ణ ప్రహ్లాద రావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, బానోత్ రామారావు, నరసింహారావు పాల్గొన్నారు.

# చేనేత జౌళి పరిశ్రమలపై మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం



**ఖమ్మం సూర్య బ్యూరో (డిసెంబర్ 16)**

చేనేత జౌళీ రంగాలపై పునర్వైభవం కోసం అధికార యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలకు సకాలంలో నిధులు విడుదల చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించి తీసుకువచ్చేలా కృషి చేయాలన్నారు. చేనేత పరిశ్రమలకు భారీగా పెట్టుబడులు వచ్చేలా కృషి చేయాలని ఆదేశించారు. డిజైనింగ్, శిక్షణ, ఉత్పత్తి, మార్కెటింగ్, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోచంపల్లి గద్వాల చేనేత పరిశ్రమల కు సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ టెక్స్టైల్ పార్క్ ను గ్రీన్ పార్క్ గా తీర్చిదిద్దేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎందుకు సంబంధించిన ప్రణాళికలపై వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# మాజీ సర్పంచ్ దాడే.పుల్లయ్య మృతి..

**-నివాళ్ళు అర్పించిన కురుమ సంఘం నాయకులు..**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**

మండలంలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దాడే.పుల్లయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.వివరాలు గత నాలుగు రోజుల క్రితం( బుధవారం) పనిమీద కొణిజర్ల బ్యాంక్ కు వెళ్లగా స్పృహతప్పి కిందపడటంతో హుట హుటిన ఖమ్మం తరలించి వైద్యం చేయగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని యశోద. హాస్పిటల్ కి తరించి వైద్యం చేపించుతున్న క్రమలో బ్రెయిన్ స్ట్రోక్ ద్వారా చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అదేవిధంగా గ్రామానికి చెందిన సవల్ల.లాలయ్య (36)మృతి చెందిన విషయం తెలిసిందే రెండు మృత దేహాలకు శనివారం రోజు దానసంస్కారాలు నిర్వహించడంతో జిల్లా నలుమూలల నుండి బంధుమిత్రు, శ్రేయోభిలాషులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు గ్రామానికి చేరుకోవడంతో రోదనలు మిన్నంటాయి.లాలయ్యకు ఇద్దరు చిన్నపిల్లలు కావడంతో మహిళలోకం పిల్లలను చూసి సోకసముద్రంలో విషయ ఛాయలు అలుముకున్నాయి.

**నివాళులు అర్పించిన కురుమసంఘం పెద్దలు,పార్టీనాయకులు...**

దాడే.పుల్లయ్య మృతి విషయం తెలుసుకున్న కురుమసంఘం జిల్లా నాయకులు గ్రామానికి చేరుకొని భౌతికాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంభం





సభ్యులను ఓదార్చారు.అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. నివాళులు అర్పించిన వారిలో అసంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శి చిన్నం. మల్లేశం,పగడాల.మధు,గౌరవ సలహాదారులు మాయర. గంగయ్య, దొడ్డి.సాంబయ్య,సీపీఐ జిల్లానాయకులు ఎర్ర.బాబు,టీడిపి అధ్యక్షులు తాత .సుధాకర్ రావు,వేములకొండ.రమేష్,చిన్నం .వెంకటేశ్వర్లు, పిక్కుల. సీతారాములు, రామముత్యం,బండారు. రాంబాబు, ఎర్ర.కృష్ణ, బాలేదే. శ్రీను,సవల్ల.ముత్తయ్య, అచ్చన. శ్రీను,నరసింహారావు, మల్లయ్య,వీరయ్య,పాల్గొన్నారు.

# సీడీసీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్ రాజీనామా

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) చైర్మన్ పదవి కి బీఆర్ఎస్ నాయకులు నెల్లూరి లీలాప్రసాద్ రాజీనామా చేశారు. మండలం లోని మంగ్రాజుపల్లి కి చెందిన బీఆర్ఎస్ నాయకులు లీలాప్రసాద్ గత రెండేళ్ల క్రితం పదవి బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కోల్పోయి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరు వాత నైతిక బాధ్యత వహించి తాను రాజీనామా చేశారు. రాజీనామా పత్రం ను ఖమ్మం అసిస్టెంట్ కేన్ కమీషనర్ రవీంద్రరావు కు అంది ంచారు. ఈ సందర్భంగా లీలాప్రసాద్ మాట్లాడారు...గత రెండేళ్లగా తాను పదవిలో ఉన్నంత కాలంలో సహకరించిన కేన్ కమీషన్, సీడీసీ, రైతులకు, ఫ్యాక్టరీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**

బయ్యారం మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన గోసు సాయి 25 సంవత్సరాలు. కురసం ఎంకన్న 40 సంవత్సరాలు ఇద్దరూ బొలెరో ట్రాలీ లో బాయిలర్ కోళ్ల లోడుతో వరంగల్ నుండి ఏన్కూరు వెళ్తుండగా కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామ సెంటర్ కు వచ్చేసరికి రోడ్డుపై ఎటువంటి జాగ్రత్త చర్యలు పాటించకుండా లారీ డ్రైవర్ అయినా అయినాల కృష్ణ లారీని నిలిపి ఉంచగా అట్టి లారీ కనపడక బొలెరో డ్రైవర్ లారీని వెనుక నుంచి గుద్ద గా డ్రైవర్ పక్కన కూర్చున్న కురసంవెంకన్న 40కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినాడు. డ్రైవర్ సాయి కి కూడా తీవ్ర గాయాలు ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స. పొందుతున్నాడు. మృతుడి భార్య కురసం కార్తిక ఫిర్యాదు మేరకు కామేపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఈరోజు రేపు ఖమ్మం లో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్**

**ఖమ్మం సూర్య ప్రతినిధి..**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావే శాలు ఈనెల 17, 18 ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఈ సమావేశాలను విజయవంతం చేయాలని ఈరోజు జిల్లా అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ పిలుపునిచ్చారు. అలాగే ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక నిరంకుశ పాలన విద్యా వ్యతిరేక విధానాలను అనుసరించి పనిచేసినటువంటి ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలు విద్యార్థులు నిరుద్యోగులు తరిమికొట్టారని కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని విద్యావ్యవస్థని కాపాడే విధంగా పనిచేయాలని ఆ విధంగా భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ చేసేటువంటి కార్యచరణ రూపొందించుకునే దానికోసం ఈ యొక్క సమావేశాలు జరుగుతు న్నాయని. ఈ సమావేశాలలో ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు కామ్రేడ్ వీపి.సాను ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థులు యువజనులు విద్యావేత్తలు ప్రముఖులు మేధావి లోకం అంతా ఈ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజు పర్విన్, సహాయ కార్యదర్శిలు సాయి వీరేందర్ సరళ జిల్లా నాయకులు షరీఫ్, నవ్య, వెంకటేష్, రాగిణి, ఉమేష్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఖమ్మం నగరంలో క్రిస్టియన్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వాకింగ్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు పాల్గొని ఏసుక్రీస్తు వారి సందేశాన్ని వినిపించారు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ క్రిస్టఫర్ డాక్టర్ బాబు రత్నాకర్ ఎన్నారై బుంగ కరుణాకర్ కృపానందం వివిధ సంఘాల విశ్వాసులు గురువులు మత పెద్దలు పాల్గొని సంఘీభావం మరియు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేద విద్యార్థినికి సీతారత్నం ట్రస్టు చేయూత



**ఖమ్మం సూర్య బ్యూరో :**

నిరుపేద విద్యార్థినికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు చేయూతనందించింది. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని వేదగిరి జూహిత మురారి ఆర్థిక ఇబ్బందులతో కళాశాల ఫీజు చెల్లింపు భారంగా మారింది. జూహిత మురారి కుటుంబ సభ్యులు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టును ఆశ్రయించి చేయూతని వ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ట్రస్టు చైర్మన్ పరిశ పుల్లయ్య శనివారం జూహిత కళాశాల ఫీజు రూ. 12 వేల చెక్కును కళాశాలలో అందజేశారు. ఈ సందర్భంగా పరిశ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. నిరుపేద విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

## జాతీయస్థాయి అడ్వెంచర్ క్యాంపునకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)జాతీయస్థాయి ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ క్యాంపునకు ఖమ్మం జిల్లా విద్యార్థిని ఎంపికయ్యారు. ఖమ్మం పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బి.జెడ్.సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఇందుప్రియ ఇటీవల కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచింది . హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం ధర్మశాల లోని అటల్ బిహారీ వాజ్ పాయ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్ క్యాంపు నకు ఎంపిక అయింది. ఈ క్యాంప్ ఈనెల 23 నుంచి జనవరి 1 వరకు కలదు . ఈ క్యాంపునకు ఇందుప్రియ ఎంపిక కావడంపై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. పద్మావతి, ఐక్యూఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ రాకేష్ ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామకుమార స్వామి, మార్జియాన కళాశాల లెక్చరర్లు విద్యార్థిని అభినందించారు.

## అనుమతులు లేని అక్రమ బొగ్గు తయారీ

**కల్లూరు డిసెంబర్ 16 (సూర్య న్యూస్):**

మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామంలో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా



అక్రమంగా చెట్లను నరికి బొగ్గు తయారు చేస్తున్నారని సమాచారం అందుకున్న ఎఫ్ ఆర్ ఓ కే అరవింద్, డి ఆర్ ఓ ఏ నాగమణి, ఎఫ్ బి ఓ బీమా, కేశవరావు లు సంఘటన స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమంగా చెట్లు నరికి బొగ్గు తయారు చేస్తున్న కాలసాని సత్యనారాయణ వ్యక్తిపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వారు చెప్పిన వివరాల ప్రకారం వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామానికి చెందిన కాలసాని సత్యనారాయణ అనే వ్యక్తి వెన్నవల్లి గ్రామంలో వెన్నవల్లి గుట్ట సమీపంలో నల్లగొర్ల రాంబాబు పొలంలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా అక్రమంగా చెట్లు నరికి బొగ్గు తయారు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా చెట్లు నరికి వ్యాపారం చేస్తున్న కాలసాని సత్యనారాయణ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసుకున్నట్లు తెలియజేశారు.

## మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల వన సమారాధన.

ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని మామునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం, కార్తీక మాసం పురస్కరించుకొని వన సమారాధన మహెూత్సవాన్ని మామునూరు ప్రాంతంలో మామిడి తోటలో విద్యార్థులు వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ ప్రభాకర్ హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించి విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ పిక్నిక్ అనేది ప్రతి పాఠశాలలో ప్రతి ఏడాది ఏర్పాటు చేసుకొని సంయుక్త భోజనాలు నిర్వహించటం ఆనతిగా వస్తుందని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసి రావాలని అన్నారు. ఇష్టపడి చదివితే చదువు కష్టమేమి కాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే దిశగా మీ వంతు బాధ్యత అన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని కూడా సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమయ్య, బద్రు నరసింహారావు, వ్యాయామ ఉపాధ్యాయులు మారబత్తుల జమలయ్య, రమాదేవి, సునీత ,సతీష్,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రగా వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి మొక్కులు చెల్లించిన మండల కాంగ్రెస్ నాయకులు





**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులుగా ప్రమాణస్వీకారం, మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బట్టి విక్రమార్క గెలవాలని మొక్కుకున్న సందర్భంలో శనివారం, మండల పరిధిలోని లక్ష్మీపురం, తక్కెళ్ళపాడు గ్రామాల నుండి జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర గా వెళ్ళి, మొక్కులు తీర్చుకున్నారు. తక్కెళ్ళపాడు నుండి భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, లక్ష్మీపురం గ్రామం నుండి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి, సర్పంచ్ కూరపాటి సుందరమ్మ, ఎంపీటీసీలు తల్లపురెడ్డి ప్రవళిక, కూరపాటి యశోద, కార్యకర్తలు పాదయాత్రగా వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,మండల నాయకులు మల్లెల లక్ష్మణరావు,అనుమోలు కృష్ణారావు,కంచర్ల వెంకట నరసయ్య, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,చిన్న పుల్లారెడ్డి, మిరియాల వెంకటేశ్వర్లు , ఉప సర్పంచ్ లు అయిలూరి నాగిరెడ్డి, వాకా స్రవంతి, ముంగి ఓబయ్య, అయిలూరి రవీంద్ర రెడ్డి,కామసాని సంఘవి వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,ముక్కర రామక్రిష్ణ రెడ్డి, కర్నాటి క్రిష్ణారెడ్డి, గోవింద్ రెడ్డి,కూరపాటి రమేష్, కూరపాటి నాగేశ్వరరావు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల చోరీలపై ప్రత్యేక బృందం ఏర్పాటు

### అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

### కూసుమంచి సీఐ కె.జితేందర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల జరుగుతున్న దేవాలయాల చోరీల పై ప్రత్యేక బృందం ను ఏర్పాటు చేసినట్లు కూసుమంచి సీఐ కె.జితేందర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం సర్కిల్ లోని పోలీస్ స్టేషన్లో వివిధ కేసుల పై సమీక్ష సమావేశం ను నిర్వహించారు.పోలీస్ స్టేషన్ ల వారీగా కేసుల పురోగతి ని పరిశీలించారు. దేవాలయాల చోరీ పై చర్చించారు.పెండింగ్ లో ఉన్న పలు కేసులకు సంబంధించి జాప్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు....దేవాలయాల చోరీల నియంత్రణ కు ఒక ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో అనుమానితులుగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఎవరైనా ఇంటిని వదిలి వెళ్లే వారు ఇంటో ఉన్న విలువైన వసువులను లాకర్లో దాచుకోవాలని సూచించారు.అదేవిధంగా ఇంటి పక్కన ఉన్నవారికి కూడా ప్రయాణం గురించి సమాచారం అందించాలని కోరారు.సర్కిల్లో పెండింగ్ కేసులను శరవేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో నేలకొండపల్లి, తిరుమలపాలెం, కూసుమంచి ఎస్ఐలు బి సతీష్,వరాల శ్రీనివాస్,రవి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద పట్టభద్రుల సంఖ్య,ఉపకార వేతనాల పెంపు

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడే షెడ్యూల్డ్ కులాల న్యాయవాద పట్టభద్రులకు ఉచిత శిక్షణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం నూతన ప్రభుత్వ ఉత్తర్వులను విడుదల చేసిందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటలో తెలిపారు. జి.ఓ. నెం.13 షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ తేది 21.09.2023 ప్రకారం ఈ పథకమునందు ఉపకార వేతనముల రేటు లబ్దిదారుల సంఖ్యను సవరణ చేయడం జరిగిందని తెలిపారు.గతంలో ఈ పథకమునకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన (08) మంది న్యాయవాద పట్టభద్రులు మాత్రమే గరిష్టంగా ఎంపిక చేయగా,నూతన ఉత్తర్వుల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారుడు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని,అర్హులైన ప్రతి ఒక్కరిని సాచ్యురేషన్ పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.గతంలో నెలకు రూ.1,000/- చొప్పున 36 నెలలు ఉపకార వేతనం చెల్లించే వారని,నూతన ఉత్తర్వుల ప్రకారం నెలకు రూ.3,000/- పెంచడం జరిగిందన్నారు.గతంలో పుస్తకములు స్టేషనరీ, కార్యాలయోపకరణముల కొనుగోలు నిమిత్తం రూ.6000/- గ్రాంట్ మంజూరు చేయబడేదని ,ప్రస్తుతం నూతన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రూ.50,000/- కు పెంచడం జరిగిందన్నారు. గతంలో బార్ కౌన్సిల్ నమోదు రుసుము క్రింద రూ.585/- చెలించబడేదని ,నూతన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం బార్ కౌన్సిల్ పూర్తి నమోదు రుసుము చెల్లించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన షెడ్యూల్డ్ కులాల న్యాయవాద పట్టభద్రులందరు ఈ అవకాశమును సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అర్హులైన న్యాయవాద పట్టభద్రులు తెలంగాణ ఈ-పాస్ వెబ్సైట్ నందు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని సంబంధిత ధ్రువపత్రములు ఉప సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయము నందు సమర్పించాలని కోరారు. పూర్తి వివరములు కొరకు ఉప సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, 2వ అంతస్థు (%ూ%-34), సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయం, ఎం.వెంకటాయపాలెం, ఖమ్మం నందు సంప్రదించాలని తెలిపారు.

## వైరాలో కట్లా రంగారావు జన్మదిన వేడుకలు



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

. వైరా. టి పి సి సి కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ ఎలక్షన్ క్యాంపెయిన్ కో కన్వీనర్. కట్ల.రంగారావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుగా కట్ల రంగారావుకి శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం జన్మదిన కేక్ను కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. అనంతరం నాయకులు ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కార్యకర్తగా పేరుపొంది పార్టీలో ఎన్నో విభాగాల్లో పనిచేసి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, కష్టకాలంలో పార్టీకి కార్యకర్తలు అండగా నిలబడి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పట్ల గౌరవంతో పార్టీని రాష్ట్రంలో అధికారం తీసుకురావడంలో ఎంతో కృషి చేశారని వారి పేర్కొన్నారు. భవిష్యత్తులో కట్ల రంగారావు మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, స్నాన లక్ష్యం పురం ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ, వెంపటి రంగారావు,నంద్రు నాగరాజు, కట్ల సంతోష్, వైరా మత్స్య శాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, పానెం.భాస్కర్, గుత్తికొండ వీరబాబు, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల పుల్లయ్య, రేచర్ల విశ్వనాథం, బండ్ల కృష్ణ, కట్ల. శ్రీకాంత్, యామాల కిరణ్, అంబటిపూడి రామకృష్ణ, దగ్గుపాటి రవి, ఎస్.కె నజీర్, రేచర్ల చిన్న విశ్వనాథం. తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# శ్రీధర్మ శాస్త్ర సిద్దు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగిసిన దీక్షకాలం

**రాజ్యతాండలోని సిద్దు గురుస్వామి ఆధ్వర్యంలో విరుముడి కార్యక్రమం హరి హర సూతుడు అయ్యప్ప సన్నిధికి బయలు దేరిన అయ్యప్పలు...**











**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**...మండల పరిధిలోని రాజ్యతండా గ్రామంలో గల శ్రీ ధర్మశాస్త్ర సత్రం ఆధ్వర్యంలో 41 ఒక్క రోజులుగా వేసిన అయ్యప్ప మాలదారణ కార్యక్రమం శనివారం తో ముగిసింది.హరిహర సూతుడు ఆ అయ్యప్ప స్వామి సన్నిధికి వెళ్లేందుకు విరుముడి కార్యక్రమాన్ని మూడ్.సిద్దు గురు స్వామి,ఇతర గురు స్వాముల ఆధ్వర్యంలో విరుముడి కార్యక్రమం రామాలయం సన్నిధిలో నిర్వహించారు.గ్రామం లోని మొత్తం 108 మంది స్వాములకు విరుముడి లను బంధుమిత్రుల సమక్షంలో పవిత్ర మాలదరను తాకి మొక్కుకున్నారు.నేయాభి షేకం లతో కొబ్బరి టెంకాలలో నింపి ఆస్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తూ మూడ్.సిద్దు గురుస్వామి, మూడ్. శంకర్, మూడ్. సురేష్,గుగులోతు. కొక్యా, బాణోత్. రవి, సత్యనారాయణ, సాయిబాబా, గుగులోతు.భారత్,బాబు,రవి,భాన్కర్, బాణోత్.ఉప్పలయ్య గురుస్వాముల నేతృత్వంలో భారీగా విరుముడి కార్యక్రమం నిర్వహించారు. శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధికి బయలు దేరిన అయ్యప్పలు.విరుముడి కార్యక్రమం ముగించు కున్న స్వాములు ఆ హర హర సుతుని సన్నిధికి వెళ్లుటకు నెత్తిన విరుముల్లు కట్టుకొని స్వామియే శరణం అంటూ శరణాలు పలుకు ఆప్రాంతం శరణాలతో మారు మ్రోగింది.మూడ్.సిద్దు గురుస్వామి సేవ బావజాలంతో అయ్యప్ప స్వామిని నమ్ముకొని గత 17 సమత్సరాలుగా మాలదారణ వేసుకొని పూజలు చేసెవారు.అయ్యప్ప స్వామిని గ్రామంలో నెలకొలిపేందుకు తను గ్రామస్తుల సలహాలు సూచనలతో అందరివాడిగా ఉంటూ గత 17 సమత్సరాలు నుండి గొప్ప సంకల్పంతో ముందుకుపోతు పదిమందికి సహాయం చేయాలని ఒక తపన ఉండేది ఈ నేపథ్యంలో ప్రతి ఏటా మాలలు దరించుకున్న అయ్యప్పలకు తన వంతుగా ఎంతో కొంత ఆర్థిక సహాయం చేస్తూ గ్రామంలోనే హౌరా అనిపించుకున్నారు.గ్రామంలో కొందరి సలహాలతో,సహకారంతో తనలో ఉన్న దైవ బోధనను పెంపొందిస్తూ సేవకు శ్రీధర్మశాస్త్ర సిద్దు చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఏర్పాటు చేసి పలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామంలో అయ్యప్పల వసతి కోసం,గ్రామస్తుల అవసరాల నిమిత్తం కోసం సత్రాన్ని నిర్మించుటకు ఎంతో ప్రయాస పడి ఏర్పాటుకు కార్యక్రమాన్ని దాతల సహకారంతో కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు.సిద్దు అనుకున్నది సాధించే వరకు దైవ భక్తిలో నిమగ్నమై నేటివరకు చెప్పులు లేకుండా పయనిచేవారు.గ్రామంలో ప్రతి ఏటా కొంతమందికి ఆర్థిక సహాయం,బట్టలు,శబరిమలై కి వెళ్లే అయ్యప్పలకు తన సొంత ఖర్చులు భరిస్తూ సహాకించేవారు.సిద్దు పీఠం ఆధ్వర్యంలో గత 17 సమత్సరాలు నుండి గ్రామంలో ఎంతమందైన మాలలు ధరించిన అయ్యప్ప భక్తులకు 41 ఒక్క రోజులపాటు తన ఖర్చులతో భీక్ష,మరియు అలాఫ ఆహారం ఏర్పాటు చేయటం గొప్ప వరంగా భవిస్తూ ఆస్వామిని తరించుకుంటు సేవను కొనసాగించుతున్నారు.మూడ్.సిద్దు స్వామి జిల్లా వ్యాప్తంగా సూపరిపరిచితులు.జిల్లా నలుమూలలుగా నిర్వహించే దైవ కార్యక్రమాలకు తన వంతు ఆర్థిక సాహయం అందిస్తూ ఎంతో మంది రాజకీయ ప్రముఖులకు సిద్దు తెలియని వారుండరు.ఆయన చేసే సేవగుర్తించే విధంగా ఆయన సన్నిహితంగా స్నేహన్ని కొనసాగిస్తున్నారు.తను చేసే సేవ కార్యక్రమలో సిద్దు ధర్మపత్నీ మూడ్.వసంతకి కూడా సేవ చేసే గుణమున్న వ్యక్తి అందరికి సహకరిస్తూ తోడ్పాటు అందిస్తుంది.శనివారం నిర్వహించిన విరుముడి కార్యక్రమ%శీ%లో 108 మంది కి మూడ్.సిద్దు స్వామి,గురుస్వాములు విరుముడి కట్టి శబరిమలై కి బయలు తేరిన సమయంలో రోడ్ల వెంట వేలాది మంది భక్తులు మాద్యుయే శబరి యాత్రల కొనసాగింది.కొందరి ప్రముఖులు అదేవుణ్ణి ఆశీసులు పొందిన వారికి శ్రీధర్మశాస్త్ర సిద్దుచారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# కల్లూరు వాసికి డాక్టరేట్

**డాక్టరేట్ తల్లిదండ్రులకే అంకితం**
**డాక్టరేట్ అవార్డు గ్రహీత శీలం రామారావు**






**కల్లూరు డిసెంబర్ 16(సూర్య న్యూస్):** పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని తల్లిదండ్రులు పడే తపన వర్ణనాతీతమని,ఉన్నత స్థాయికి ఎదిగిన కొడుకు విజయం వెనక తల్లిదండ్రుల పాత్రే కీలకమని ఆ కష్టానికి వెలకట్టలేమని అందుకే నేను సాధించిన డాక్టరేటు అవార్డును నా తల్లిదండ్రులకు అంకితం ఇస్తున్నానని డాక్టరేట్ అవార్డ గ్రహీత శీలం రామారావు అన్నారు. మండల కేంద్రంలోని డాక్టర్ రాధాకృష్ణమూర్తి హాస్పిటల్ రోడ్డు నివాసి శీలం రామారావు ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్ర విభాగము నందు అరుదైన డాక్టరేట్ అవార్డు పొందారు. 23 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలోనే ఉన్నారు. 8 సంవత్సరాలు కల్లూరు ప్రతిభ జూనియర్%డ% డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేసి అనంతరం ట్రిపుల్ ఐటీ బాసరలో గత 15 సంవత్సరాలుగా బయోసైన్స్ శాఖలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్నారు. ట్రిపుల్ ఐటి బాసర విశ్వవిద్యాలయంలో పనిచేస్తూనే డాక్టరేట్ అవార్డు పొందారు. తమ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేటు పొందిన శీలం రామారావును ట్రిపుల్ ఐటీ బాసర వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వెంకటరమణ, డైరెక్టర్ ఆచార్య సతీష్ కుమార్ లు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రిబుల్ ఐటీ బాసర విశ్వవిద్యాలయంలో ఇప్పటికే చాలామంది అధ్యాపకులు డాక్టరేట్ అవార్డులు పొందారని తెలిపారు. వారి జాబితాలోకి మరొక అధ్యాపకుడు శీలం రామారావు పి హెచ్ డి అవార్డుతో స్థానం సంపాదించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలోనూ సమగ్రమైన కీలక పాత్ర పోషించారని ప్రస్తుతం పరిశోధన రంగంలోనూ నాణ్యమైన విద్యను అందించడంలోనూ వీరి పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. డాక్టర్ శీలం రామారావు “ఇకలాజికల్ ఇంప్లికేషన్స్ అండ్ కన్జర్వేషన్ స్ట్రాటజీస్ ఆఫ్ కొండగట్టు హిల్ ఫారెస్ట్ తెలంగాణ, ఇండియా.” అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారని తెలియజేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం బోటని విభాగం ఆచార్యులు డాక్టర్ ఏ.విజయ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారని అన్నారు. వీరు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పలు పరిశోధనా పత్రాలను ప్రచురించారు ఈ సందర్భంగా డాక్టరేట్ అవార్డు గ్రహీత శీలం రామారావు మాట్లాడుతూ డాక్టర్ ఏ విజయభాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో పనిచేయడం గర్వంగా ఉందని ఆయన సహాయ సహకారాలు ఎన్నటికీ మరువలేనని అన్నారు. నా పరిశోధనకి తోడ్పాటు అందించిన ట్రిపుల్ ఐటీ బాసర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. చిన్నప్పటినుండి విద్యాభ్యాసంలో విశిష్ట కృషి చేసిన తన తల్లిదండ్రులకు డాక్టరేటు అవార్డును అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అధ్యాపకులు,విద్యార్థులు కుటుంబ సభ్యులు డాక్టర్ శీలం రామారావుకు అభినందనలు తెలియజేశారు.

# 30న జరిగే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



**మధిర :సూర్య (మేజర్ న్యూస్ )**

మధిర కోర్టు ఆవరణలో డిసెంబర్. 30 వ తేదీ శనివారం నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జ్ కార్తీక్ రెడ్డి తెలిపారు. శనివారం కోర్టులో వైరా ఏసిపి రెహమాన్ మరియు సిఐ వసంత కుమార్ ఇతర పోలీసు అధికారులు, న్యాయవాదులతో లోక్ అదాలత్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ “రాజీ మార్గమే రాజా మార్గం “అనే నినాదంతో నిర్వహించే ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాజీ కుదుర్చుకున్న కేసులను తీసేస్తామని తెలిపారు. భార్యాభర్తల కేసులు, భూ తగాదాల కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కొట్టుకున్న తిట్టుకున్న కేసులు, రాజీ కుదుర్చుకునే సంబంధిత కేసులను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం కరుణగిరిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 16 ఖమ్మం కరుణగిరి పుణ్యక్షేత్రం నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు కతోలిక చర్చి నందు (లేటీ) సామాన్య గృహస్తు కమిషన్ల ఆధ్వర్యంలో ఈ వేడుకలకు బిషప్ ఉడుముల



బాల ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచారు ఈ సందర్భంగా యేసుప్రభు సర్వమానవాళికి శాంతిని ప్రసాదించడానికి వచ్చారని ప్రజలందరూ శాంతి సమాధానాలతో జీవించాలని కోరినారు ఐక్యమత్యం పెంపొందించుకోవాలి అని సోదర భావాన్ని ప్రేమను కనికరాన్ని పెంపొందించుకొని ఒకరికొకరు తోడుగా సమాజంలో అభివృద్ధిని సాధించాలని బోదించినారు ఈ కార్యక్రమంలో కమిషన్ కార్యదర్శి ఫాదర్ ఏ. సునీల్, పాదర్లు, లేటీ, గృహస్తు కమిషన్ వారు సంఘస్తులు సంఘ పెద్దలు ఉపదేశులు సిస్టర్లు తదితరులు హాజరైనారు కమిటీ ఆధ్వర్యంలో బిషప్ ను ఘనంగా సన్మానించారు జ్యోతి ప్రజ్జనల తో కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమాల నివేదికను క్రీస్తు ప్రభువు సందేశాన్ని ముత్తమాల.ప్రసాద్ తెలియ చేశారు క్రిస్మస్ సందేశాలను కొమ్ము ప్రసాద్, పిల్లి సుందరి బోధించారు బైబిల్ పట ణాలను చదివి వినిపించారు వివిధ చర్చ్ ల నుండి హాజరైన ప్రతినిధులు సంఘ పెద్దలు, సంగస్తులు బిషప్ గారిని సన్మానం చేసినారు. కరుణగిరి, నాయుడుపేట, గుట్టల బజార్, జాన్ మజ్జుకోని చర్చ్ వారు క్రిస్మస్ పాటలను పాడి వినిపించారు అతిథులుగా ఫాదర్ లు వరప్రసాద రాజు, సుధాకర్, ఫాదర్ మాదాను రాజు, గోవా శౌరయ్య ,%+%.సురేష్, డేవిడ్ ఇమ్మానియేల్, కరుణగిరి చర్చి సిస్టర్లు పాల్గొన్నారు, మరియు వివిధ చర్చల నుండి సంఘ పెద్దలు, కోరు కమిటీ సభ్యులు, బాలస్వామి, జనార్ధన్ చిరంజీవి, బాబురావు, జ్యోతి, సుదర్శనం, వీరబాబు, పాల్గొన్నారు. నాగరాజు, బాలస్వామి,శాస్త్రి, బట్టు జోసెఫ్, రామకృష్ణ, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు

# డబ్ల్యూసిడి తెలంగాణ వేర్ ఆర్ ఇండియా చిల్డ్రన్




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ ) – డబ్లూసిడి వేర్ ఆర్ ఇండియా చిల్డ్రన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్ గాదె ప్రేమలతరెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ పద్మ శ్రావణి ఇద్దరు కలిసి పిల్లల దత్తత ప్రక్రియ గురించి భద్రాచలం రాఘవ నిలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ఇన్చార్జిలు పాల్గొని మాట్లాడారు. పిల్లల దత్తత అంటే ఏమిటి? వివిధ రకాల దత్తత చట్టాల గురించి అలాగే పిల్లలను తీసుకున్న తర్వాత తీసుకోకముందు వారిని ఏ విధమైనటువంటి హక్కులతో పొందాలనే విషయాలను తెలియజేశారు. తర్వాత వారికి ఉండే. మార్గదర్శకాలు ఏమిటి జేజే ఆక్ట్. జేజే మోడల్ రూల్స్ అంటే ఏమిటి? చిన్నపిల్లలను దత్తత తీసుకోవాలంటే పాటించవలసిన నిబంధనలను తెలియజేశారు. డీసిపియు యూనిట్ విధులు, పనుల విధానం గురించి దానికి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఎలా సహకరించలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపీఓ జయలక్ష్మి, డిసిపివో హరికుమారి, స్పెషల్ లైసెడ్ అడాప్షన్ ఏజెన్సీ, పివోఐసి వినోద్ కుమార్. పివోఎన్ ఐసీ శేషయ్య, ఎల్ సిపిఓ శివకుమారి, జిల్లా నలుమూలల నుంచి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ సభ్యులు, ఇన్చార్జిలు, లీగల్ అడ్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చ



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – అయ్యప్ప స్వాముల ఇరుముడుల పూజా కార్యక్రమం పట్టణంలోని సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో వేద పండితులు, అంతర్జాతీయ అవార్డు గ్రహీత, దైవజ్ఞ, కామవరపు విజయ మారుతి శర్మ, శిష్యులు,గురు స్వామి తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి శబరిమలై వెళుతున్న స్వాములకు నెయ్యి పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం తోట శ్రీనివాసరావు గురుస్వామి, ఆయన శిష్యులు పిడుగురాళ్ల శ్రీను స్వామి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావును, ఉపసర్పంచ్ ధారా యుగంధర్‌ను, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, పానుగంటి చిట్టిబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పండూరి వీరబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి వారి నిశ్చయతాంబూలం వేడుకలో పాల్గొన్న పాయం



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – హైదరాబాదులోని రాజపుష్ప హౌస్ లో రెవెన్యూశాఖ, గృహ నిర్మాణం శాఖ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి– శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు లోహిత్ –భవానిల నిశ్చయతాంబూలం వేడుకలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు.



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఉప ముఖ్యమంత్రి, ఫైనాన్స్ అండ్ ఎనర్జీ మినిస్టర్ భట్టి విక్రమార్కని రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ శనివారం ప్రజా భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టిని టిఎస్ఈఈ యూనియన్–327(ఐఎన్‌టియుసి) 2024 డైరీ ఆవిష్కరణకు ఆహ్వానించగా వారు దానికి తప్పకుండా వస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఎన్‌టియుసి నాయకులు సాదం రామకృష్ణ రావు, టిఎస్ జెంకో ప్రెసిడెంట్ పి.మాధవ్‌రావు, సాంబమూర్తి, కరుణాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిబిజికెఎస్‌ను గెలిపించండి

**– టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణిలో ఈ నెల 27న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) ని గెలిపించాలని యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ కోరారు. శనివారం ఏరియా స్టోర్స్‌లో జరిగిన ద్వార సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులు, యువ ఉద్యోగులు ప్రతి ఒక్కరికి తెలుసు బిఆర్ఎస్ అనుబంధ సంస్థ టిబిజికెఎస్ కొన్ని నిర్ణాయత్మకమైన హక్కులను సాధించిందని, ముఖ్యంగా కారుణ్య నియామకాలు, ఉద్యోగులకు 60 సంవత్సరాల నుండి 61 పెంపు, బదిలీ వర్కర్లకు సంవత్సరంలో 190/240 మస్టర్లు పూర్తి అయిన వెంటనే జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్ ఇప్పించడం జరిగిందన్నారు. గతంలో జాతీయ సంఘాలు జనరల్ మజ్దూర్గా ప్రమోషన్ రావాలంటే 10 సంవత్సరాలు వేచి చూడాల్సి వచ్చేదన్నారు. టిబిజికెఎస్ వచ్చిన తర్వాత ప్రమోషన్లు ఇప్పించడం సాధ్యమైందని, ప్రతి ఒక్క ఉద్యోగికి తెలుసునని, ప్రతి కార్మికుడ్ని ఆదరించి అభిమానించి ప్రోత్సహించిన టిబిజికెఎస్‌ని బాణం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, రీజినల్ సెక్రెటరీ కూసాన వీరభద్రం, ఫిట్ కార్యదర్శి కే.నటరాజ్, కూసన నరేందర్, డి.శ్రీనివాస్, నరేష్, శంభు కృష్ణారావు, నాగుల శంకర్, నాగేశ్వరరావు రామేశ్వర్, మోయిన్, నాగరాజు లిఖిత, సుబ్రహ్మణ్యం, వినయ్ నాయకులు, డిఎల్ఆర్ సోదరులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## దరిపల్లిలో ఈ నెల 21న క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఖమ్మం దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఈనెల 21 న పాలిటెక్నిక్ డిప్లమోలో 4వ సెమిస్టర్ వరకు ఎటువంటి బ్యాక్లాగ్స్ లేకుండా 2024 లో అర్హత పొందుచున్న పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థిని విద్యార్థులకు డేర్ క్యాంపస్ నందు ఉద్యోగ కల్పన కల్పిస్తున్నట్లు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ తెలిపారు. దేశంలోని ప్రముఖ హిందుస్థాన్, కోకోకోలా, బేవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ఆర్ ప్రతినిధులు, దరిపల్లి ప్లేస్మెంట్ వింగ్ వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నమని తెలిపారు. 2024 లో అర్హత పొందుచున్న పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థినీ విద్యార్థులకు ప్రొడక్షన్ ట్రైని ఉద్యోగముల కొరకు పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ఈ నెల 21న ఉదయం 10 గంటలకు దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ పాలిటెక్నిక్ కళాశాల) ప్రాంగణం, ఖమ్మం బైపాస్ – మహబూబాబాద్ రోడ్, ఖమ్మం సిటీ, డేర్ క్యాంపస్ నందు నిర్వహించబడునన్నారు. తెలంగాణ రాష్ట్ర, ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లా పరిసర ప్రాంత పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9642096424 ఫోన్ చేసి తెలుసుకోవాలని కోరారు.



# అనాధ బాలికలకు బట్టలు, నిత్యవసర వస్తువుల పంపిణీ




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – యేసు కరుణా సువార్త మందిరము, బాపూజీ నగర్, పాల్వంచ వారు సెమీ క్రిస్టమస్ వేడుకలును పురస్కరించుకొని కస్తూర్బా పాఠశాలలో చదువుకుంటున్న ఏడుగురు(7) అనాధ బాలికలకు బట్టలు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడమైనది. అలాగే పూర్తిగా ఎవరు లేని ఐదుగురు బాలికలను యేసు కరుణా సువార్త మందిరము వారు దత్తత తీసుకుని వారికి ప్రతి నెల అవసరమై పుస్తకాలు నిత్యావసర వస్తువులను వారు జీవితములో స్థిరపడే వరకు ఇవ్వవలెను అని కమిటీ నిర్ణహించింది. కేవలము నిత్యావసర వస్తువులను ఇవ్వడం మాత్రమే కాకుండా అనాధలైన వీరికి తల్లి, తండ్రి, అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ముల అనుబంధంతో ముందుకు సాగాలని ఇదే మన ప్రభువైన యేసుక్రీస్తు వారు మనకు చూపిన మార్గమని యేసు కరుణా సువార్త మందిరము గౌరవ అధ్యక్షులు పాస్టర్ ఫిలిప్‌బాబు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఇంచార్జ్ తులసి, పాస్టర్ సురేష్, ప్రభుదాస్, రవి, సత్యం, కిరణ్, మధు, రాజు, శివ, ప్రితం, కాటయబాబు, విజయ్, రంజిత్, కృష్ణ, సురేష్, నాని, కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మారిన పరిస్థితులను అవగతం చేసుకొని దేశములోని విప్లవకారులు ఏకమవ్వాలి






**– ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – నేడు భారతదేశంలో ఫాసిస్ట్ ప్రమాదం పెరుగుతోందని ఈ తరుణంలో విప్లవకారులంతా ఐక్యమై పోరాడాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. స్థానిక ఉర్దూగర్లో జిల్లా జనరల్ బాడీ జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగిస్తూ గత 6 నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత చర్చలు కొనసాగిస్తున్నాయని, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా సీపీఐ ఎంఎల్ ఆర్ఐ, పిసిసి సిపిఐ ఎంఎల్ పార్టీలు ఐక్యమవ్వాలని నిర్ణయించుకున్నాయన్నారు. అందులో భాగంగానే ఐక్యత మహాసభను మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరపనున్నామని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు రెండు నెలల పాటు ప్రచారం నిర్మాణ కృషిని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో ధనవంతులు పెరుగుతున్నారని వ్యవసాయంలో మార్పులు వస్తున్నాయని మారిన పరిస్థితులను అర్థం చేసుకొని విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకోవాల్సిన విప్లవకారులు కాలం చెల్లిన పాత విధానాలని అనుసరించటం వల్ల ప్రజలకు దూరమవుతున్నారన్నారు. మూడు విప్లవ పార్టీలు మారిన పరిస్థితుల కనుగుణంగా విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకుంటాయని అందుకోసమే మార్చి–3, 4, 5 తేదీలలో దేశ నిర్దిష్ట పరిస్థితులను చర్చించుకుని ఐక్యమై దేశంలో బలమైన ఉద్యమానికి పునాదులు వేయనున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశంలో పాలకులు అధికారాన్ని నిలబెట్టుకొనుటకు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా పార్టీ శ్రేణులు పోరాడాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విద్యార్థి యువజన వ్యతిరేక మహిళా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణ, కెచ్చల కల్పన ,ముద్దా బిక్షం, నాయిని రాజు, గోకినపల్లి ప్రభాకర్, మాచర్ల సత్యం, జాటోత్ కృష్ణ, అమర్లపూడి రాము, నూప భాస్కర్, ఎదలపల్లి ఆజాద్ ,రేసు సుభాష్ చంద్రబోస్ ,బుర్ర వెంకన్న అజయ్ యాకూబ్ షావలి, కే పృథ్వి, కారం సంధ్య, ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, గుగులోతు రామచందర్, పెద్ద బోయిన సతీష్, రాజశేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి



**– తహసిల్దార్ మహమ్మద్ ముజాహిద్**

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – జనవరి–2024 ఒకటో తేదీకి 18 సంవత్సరాల పూర్తిగా నిండిన యువతీ యువకులు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ మహమ్మద్ ముజాహిద్ శనివారం తెలిపారు. ఆయన కార్యాలయంలో మండల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు కలిగి ఉండటం, ప్రతిఒక్కరి హక్కు అని, ఓటు వేయటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ క్రమంలోనే యువతీ, యువకులు ఓటుకు దరఖాస్తు చేసుకోవడంలో రాజకీయ, స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు, తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ దిశలో సమాజ బాధ్యతను తమ బాధ్యతగా తీసుకొని ప్రతిఒక్కరూ ఓటు హక్కు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీ నాయకులు, తాసిల్దార్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో జిల్లా క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ పరుగు పందేలు..






దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో జిల్లా క్లాస్ కంట్రీ ఛాంపియన్షిప్ పరుగు పందాలు జిల్లా అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఛాంపియన్షిప్‌కు జిల్లాలోని పలు గ్రామాల నుండి 70 మంది అథ్లెటిక్స్ పాల్గొనగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు జెండా ఊపి పరుగు పందాలను ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జాతీయస్థాయిలో పరుగు పందాలలో గెలుపొంది జిల్లాస్థాయిలో పేరు తీసుకురావాలన్నారుజ. ఈ దిశలోనే క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు స్థానిక సర్పంచ్ కాకా అనూష, భరత్ బహుమతులు అందజేశారు. ఈ నెల 23వ తేదీన కామారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు 30 మంది అద్లెట్లను పంపనున్నామని జిల్లా అద్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ కే.మహీధర్ తెలిపారు. మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కోచ్ కృష్ణ పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ కోచ్ పి.నాగేందర్, గిరి, ప్రసాద్, పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**తాసిల్దార్ తిరుమల చారి**



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – బూర్గంపాడు మండల పరిధిలో ఉన్న ఏ గ్రామపంచాయతీ నుండైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారైనా సరే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తాసిల్దార్ తిరుమల చారి హెచ్చరికలు చేశారు. శనివారం మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే గ్రామస్తులు తమకు సమాచారం ఇచ్చినట్లయితే వారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రధానంగా సారపాక, బుడ్డగూడెం, ఉప్పుసాక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.

# అతిథి అధ్యపకుల నియామకానికి దరఖాస్తు

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2023–24 విద్యా సంవత్సరానికి శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్ట్ ను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కే.హవీలా పేర్కొన్నారు. కళాశాలలో అర్థశాస్త్రంలో ఒక పోస్ట్ ఖాళీగా ఉందని, పీజీలో 55% మార్కులతో ఉత్తీర్ణత ఉండాలని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50% మార్కులు కలిగి ఉండాలని సూచించారు. పీహెచ్‌డీ నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిసెంబర్ 19 ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ రెండు సెట్లు జిరాక్స్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు.